ప్రజాశక్తి

ఆదివారం 19 నవంబర్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు, చిత్రంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

పోర్టు పరిశ్రమలకు సాల్ట్ భూములు

- 'భారత్'కు చెందిన 6,505 ఎకరాల లీజు పునరుద్ధరణ నిలిపివేత
- ఎపి మారిటైం బోర్టుకు అప్పగించాలని ఉత్తర్వులు
- సాల్ట్ భూముల స్వాధీనానికి కేంద్రం కసరత్తు
- ఉపాధిపై స్థానికుల్లో ఆందోళన
- ఎన్నికల్లో ప్రభావంపై అధికార పార్టీ నేతల్లో గుబులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

బందరులో పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సాల్ట్ భూముల సేకరణకు ప్రభుత్వం పూనుకుంటోంది. దీనిలో భాగంగా వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న భారత్ సాల్ట్ భూముల స్వాధీనానికి సిసిఎల్ఎ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు రైతుల ఆధీనంలోని ఉప్పు కొటారుల స్వాధీనానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలతో సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ భూముల్లో ఉప్పు ఉత్పత్తి ద్వారా ప్రయోజనం పొందుతున్న వేలాది మంది కార్మికులు, రైతులు తమ ఉపాధికి గండి పడుతుందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సాల్ట్ భూముల సేకరణకు ఉత్తర్వులు జారీ చేయడం అధికార పార్టీ నాయకుల్లో కలవరం పుట్టిస్తోంది.

ఉపాధిపై కార్మికులు, రైతుల్లో ఆందోళన

భారత్ సాల్ట్ పరిశ్రమలో ఉప్పు తయారీ, ప్రాసెసింగ్ తదితర పనుల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్నారు. పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామాలతోపాటు పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. అలాగే

మంగినపూడి వద్ద 517 ఎకరాల కేంద్ర ప్రభుత్వ సాల్ట్ భూములను లీజుకు తీసుకుని వందలాది మంది రైతులు ఉపాధి పొందుతున్నారు. తాజాగా పోర్టు పరిశ్రమలకు ఈ భూములను ఎపి మారిటైం బోర్టు స్వాధీనం చేసుకుంటే తమ ఉపాధికి గండి పడుతుందని ఆయా ప్రాంతాల కార్మికులు, రైతులు ఆందోళన చెందుతున్నారు.

అధికార పార్టీ ప్రజాప్రతినిధుల్లో గుబులు

గత టిడిపి ప్రభుత్వ హయాంలో పోర్టు అనుబంధ పరిశ్రమలకు బందరు మండలంలో 31 గ్రామాలతోపాటు పెడన మండలంలోని మరో గ్రామాన్ని కలిపి మొత్తం 33 వేల ఎకరాలు భూముల సేకరణకు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ భూములన్నింటినీ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చింది. దీంతో ఈ భూముల క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. గత ఎన్నికల్లో బందరు నియోజకవర్గంలో టిడిపి ఓటమికి ఈ భూ సేకరణ కూడా ఓ కారణమనే విశ్లేషణలు ఉన్నాయి. తాజాగా సాల్ట్ భూముల్లో ఉపాధి పొందే కార్మికులు, రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా భూ సేకరణకు పూనుకుంటే వచ్చే ఎన్నికల్లో తమపై ఎటువంటి ప్రభావం పడుతుందోనని అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఆందోళన చెందుతున్నారు. ఈక్రమంలో ఎన్నికల తర్వాతే భూ సేకరణకు పూనుకోవాలని, అందుకు అవసరమైన ప్రయత్నాలు చేపట్టాలని ఉన్నతాధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులు సూచించినట్లు తెలిసింది.

పోర్టు అనుబంధ పరిశ్రమలకు 7,522 ఎకరాలు !

బందరు సముద్రతీర ప్రాంతంలోని పోలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం గ్రామాల్లో భారత్ సాల్ట్ పరిశ్రమకు ప్రభుత్వం 6,505 ఎకరాల భూములను గతంలో లీజుకు ఇచ్చింది. తాజాగా ఆ భూముల లీజు కాల పరిమితిని పొడిగించకుండా ఏడాదిగా నిలిపివేసింది. పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం ఈ భూములను ఎపి మారిటైం బోర్డుకు కేటాయించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఎ) కార్యాలయం నుంచి కృష్ణాజిల్లా యంత్రాంగానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మరోపక్క మంగినపూడి ప్రాంతంలో రైతులు లీజుకు తీసుకుని వేసవిలో ఉప్పు పండిస్తున్న 517 ఎకరాల కేంద్ర ప్రభుత్వ సాల్ట్ భూములను స్వాధీనం చేసుకోవడానికి కూడా ఎపి మారిటైం బోర్డు సన్నాహాలు చేస్తోంది. మొత్తం 7,522 ఎకరాలను పోర్టు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు ల్యాండ్ బ్యాంకుగా చూపేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

కేంద్రానికి మరోసారి

కరువు మండలాలపై ప్రతిపాదన

- వర్షాభావం కారణంగా రబీ సాగు చేపట్టొద్దు
- ఆరుతడి పంటలకు రాయితీపై విత్తనాలు
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు

ప్రజాశక్తి - విజయవాడ :
వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా మరికొన్నింటిని కరువు మండలాలుగా ప్రకటించాలని కేంద్రానికి ప్రతిపాదించినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల నీటిపారుదల, వ్యవసాయ సలహా మండళ్ల సమావేశం శనివారం నగరంలోని రైతు శిక్షణా కేంద్రంలో ఉభయ జిల్లాల కలెక్టర్లు, కమిటీ ఛైర్మన్లు అయిన డిల్లీరావు, పి.రాజాబాబు అధ్యక్షతన జరిగింది. కష్ణానది పరీవాహక ప్రాంతంలో నీటి లభ్యత, రైతులకు అందించాల్సిన సహాయ సహకారాలపై పూర్తిస్థాయిలో చర్చించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడనందున విపత్తు నిర్వహణ శాఖ ద్వారా సెప్టెంబర్ 30 వరకు ఉన్న వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని, దీంతో కేంద్రం తిరువూరు, గంపలగూడెం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించిందని చెప్పారు. అలాగే అక్టోబర్ 1 నుంచి వర్షపాతం, పంట పరిస్థితుల ఆధారంగా విస్సన్నపేట, ఎ.కొండూరు, నందిగామ, వీరులపాడు, రెడ్డిగూడెం, పెనుగంచిప్రోలు, జి.కొండూరులను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. విపత్తు నిర్వహణ

(మిగతా 6లో)

సంక్షేమ పథకాల లబ్ధికే కుల గణన : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అన్ని నిరుపేద కులాల వారికి అందించడమే కులగణన ముఖ్య ఉద్దేశమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ అన్నారు. జిల్లాలో కులగణన నిర్వహణ, ఆడుదాం ఆంధ్ర, స్వమిత్వ తదితర అంశాలపై శనివారం ఆయన తన కార్యాలయం నుండి యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27 నుండి వారం రోజుల పాటు కులగణన సర్వే చేపట్టేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 22, 23 తేదీల్లో మండల స్థాయిలోను, 24,25 తేదీల్లో సచివాలయ స్థాయిలోను శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కుల గణన సర్వేలో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యుల విద్య, ఆర్థిక, సామాజిక, కులం, ఉపకులం కులగణన వివరాల ప్రత్యేక యాప్‌లో



పొందుపరచనున్నట్లు తెలిపారు. సర్వేలో సచివాలయ కార్యదర్శి, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. కుల నిర్ధారణకు ఎటువంటి ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబంలోని సభ్యుల వివరాలను యాప్‌లో నమోదు చేసిన తరువాత 18 సంవత్సరాలు వయస్సు నిండిన సభ్యులు ఈ-కెవైసితో నిర్ధారించాలన్నారు. అలాగే డిసెంబర్ 15 నుంచి జనవరి 25 వరకు జరిగే ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలలో జిల్లాకు చెందిన యువ క్రీడాకారులు పాల్గొని

(మిగతా 6లో)

డిగ్రీ కళాశాలలో టాలెంట్ హంట్

ప్రజాశక్తి - మైలవరం : విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకే టాలెంట్ హంట్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి పేర్కొన్నారు. స్థానిక లక్కిరెడ్డి హనుమరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి విద్యార్థి కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో పాల్గొనాలన్నారు. డాన్స్, పెయింటింగ్, రీల్స్, రంగోలి, మిమ్ము, మిమిక్రీ, క్విజ్, మ్యూజిక్, స్కిట్స్ ఈవెంట్లలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం నాడు తన కార్యాలయంలో రూ.4.61 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం పంపిణీ చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో గల వివిధ డివిజన్లలో నివాసం వుంటున్న 11 మంది ఇటీవల కాలంలో వివిధ ఆరోగ్య సమస్యలకు వైద్యం చేయుంచుకొని సియం సహాయం కోరారు.

ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్‌గా ప్రసాద్ బాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో సహాయ ప్రాంతీయ సంచాలకులు (అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్)గా పనిచేస్తున్న డాక్టర్ ప్రసాద్ బాబుకు డెప్యూటీ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు ఇగ్నో కేంద్ర కార్యాలయం నుంచి శనివారం ఉత్తర్వులు వెలువడ్డాయి. సైకాలజీ రంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ మనస్తత్వ విశ్లేషకుడు, రచయిత, ఉపన్యాసకుడిగా ప్రసిద్ధి పొందిన ప్రసాద్ బాబు మానవ మనస్తత్వంపై 53 పుస్తకాలు రచించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని 50కి పైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. సైకాలజీ, ఎడ్యుకేషన్ రంగాల్లో ఆయన రాసిన 200కు పైగా వ్యాసాలు జాతీయ, అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ప్రసాబ్ బాబు పరిశోధన మార్గదర్శకత్వంలో ఇప్పటికి ఆరుగురు ఎం.ఫిల్, ఒకరు పిహెచ్.డి పట్టాలు అందుకున్నారు. పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఆస్పత్రి అదనపు భవనాల ప్రారంభానికి ఏర్పాట్లు

అదనపు గదులను పరిశీలించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.5కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు భవనాలను వారం రోజుల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. శనివారం నూతన భవనాలను సందర్శించిన ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రోగులకు అన్ని ఆధునిక వైద్య సేవలందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే వైద్య పరికరాలు కూడా సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తిరు వూరు నగరపంచాయతీ చైర్మన్ గత్తం కస్తూరి బాయి, జడ్పీటీసీ రామచంద్రా రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గార్గేయ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

నిరసనలో సిఐటియు నాయకులు సత్యబాబు

ప్రజాశక్తి - భవానీపురం : జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ కార్మికులకు పెండింగ్ జీతం వెంటనే చెల్లించాలని, వారాం తపు సెలవు అమలు చేయాలని పాడైన పుష్కార్ట్ చెత్త పళ్ళు బాగు చేయాలని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పశ్చిమ నగర గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ బి సత్యబాబు డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ రెండు రోజులుగా చేసి ఆందోళనకు శనివారం ముఖ్య అతిధిగా బోయి సత్యబాబు పాల్గొని మద్దతు పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ఐదో తారీకు లోగా జీతాలు అందక కార్మికులు అప్పుల పాలు అవుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూనియన్ నాయకులు ఎం దర్గా పాల్గొన్నారు.

రూ.20 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

చోరీ సొత్తును చూపిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.20 లక్షల విలువైన చోరీ సొత్తు శనివారం స్వాధీనం చేసుకున్నారు. 13 కేసుల్లో చోరీ కాబడిన సుమారు 156 గ్రాముల బంగారం, 8.820 గ్రాముల వెండి ఆభరణాలు, దొంగతనానికి ఉపయోగించిన కారు, బైకులను రూ.40 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మధ్యకాలంలో ఎన్.టి.ఆర్.జిల్లా నందిగామ టౌన్ ఎన్.టి.ఆర్.రోడ్లు ఏరియాలో, నందిగామ టౌన్ లోపల ఏరియాలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇళ్ళ తాళం పగలగొట్టి దొంగతనం చేశారని ఇచ్చిన ఫిర్యాదుల మేరకు నందిగామ పోలీసులు సదరు సంఘటనా స్థలాలకు చేరుకొని విచారించి కేసులను నమోదు చేసిన విషయం విదితమే. పోలీసులు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి దర్యాప్తు చేశారు. సబ్ డివిజన్ ఏ.సి.పి. శ్రీ జనార్ధన నాయుడు, నందిగామ టౌన్ ఇన్‌స్పెక్టర్ జె.ఆర్.కె.హనీష్ వారి సిబ్బందితో కలిసి మూడు బందాలుగా ఏర్పడి సంఘటనా స్థలంలో సేకరించిన ఆధారాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిచుకుని అనుమానితులు, పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనాసాగారం కొత్త బైపాస్ సర్వీస్ రోడ్డు సమీపంలో అనుమానితుడైన వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా ప్రకాశం జిల్లా. చీరాల టౌన్ నవాబ్ పేటకు చెందిన షేక్ అల్తాఫ్ ఏ అప్పు ఏఆఫ్రోజ్ (43) అను వ్యక్తిలను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు కంచికచర్ల గ్రామానికి చెందిన మణికంఠను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. నిందితులు సుమారు 70 వరకు దొంగతనాలు చేశారని పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం కొణతమాత్మకూర్ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తెలంగాణ మద్యాన్ని పోలీసులు శనివారం పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో స్కూటీపై తరలిస్తున్న తెలంగాణ మద్యంను సిఐ హనీష్ పట్టుకున్నారు. దాములూరు గ్రామానికి చెందిన మువ్వ కిరణ్ వద్ద మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

పర్మినెంట్ చేయాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణలోని శనివారం స్థానిక శాసనసభ సభ్యులు, ప్రభుత్వం విప్ సామినేని ఉదయభాను స్వగృహంలో తిరుపతమ్మ దేవస్థానం కాంట్రాక్టు ఉద్యోగస్తులు ఉదయభాను కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభానుకు ముందుగా జీవో తెచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ వారికి తిరుపతమ్మ అమ్మవారి లడ్డు ప్రసాదం ఇచ్చి సాల్వాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పెనుగంచి ప్రోలు గ్రామానికి చెందిన తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగాలు చేస్తున్న పలువురు మేడా రాము, బొద్దులురి కృష్ణ ఆధ్వర్యంలో తమ ఉద్యోగాలను త్వరగా రెగ్యులరైజ్ చేయాలని వినతిపత్రాన్ని సమర్పించారు.

తొలితరం అభ్యుదయ రచయిత సోమ సుందర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తెలుగు సాహిత్యాన్ని అభ్యుదయ మార్గాన నడిపించిన తొలితరం అభ్యుదయ రచయిత ఆవంత్స సోమ సుందర్ అని మాజీ శాసన సభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో సోమ సుందరి సాహితీ జీవన రేఖలు అనే అంశంపై సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఆయన రచనల ద్వారా ఎంతో మందికి చైతన్యం కలిగించారని అన్నారు. సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ సోమ సుందరరావు సాహితీ జీవన రేఖల్ని పరిచయం చేశారు.

లారీ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - వత్సవాయి : ఓ లారీ అదుపుతప్పి అతివేగంగా రాంగ్ రూట్లో వెళ్తూ ఓ యువకుడ్ని ఢీకొనడంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని మక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. చిల్లకల్లు వైరా రహదారిపై ఆ గ్రామానికి చెందిన గుడేటి గురుమూర్తి కుమారుడు జయప్రకాష్ శుక్ర వారం రాత్రి అమ్మమ్మను దించటానికి వెళ్లి చిట్యాల నుంచి తిరిగి వస్తుండగా మక్కపేట గ్రామం వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద చిల్లకల్లు వైపు నుంచి వస్తున్న లారీ జయప్రకాష్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మతి చెందాడు. స్థానికులు లారీని అడ్డుకుని పోలీసులకు అప్పగించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపకార వేతనాలకు ఎంపిక

ప్రజాశక్తి - తిరువూరు : కేంద్ర ప్రభుత్వం ప్రతిభ గల విద్యార్థులకు ఏటా ఇచ్చే మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఉపకార వేతనాలకు తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ రెబ్బు మురళీ కష్ణ తెలిపారు. సంవత్సరా నికి రూ.20 వేలు చొప్పున ఒక్కొక్కరికి నాలుగు సంవ త్సరాలు ఉపకార వేతనాలు అందుతాయని చేపారు. ఈసందర్భంగా ఆముగ్గురు విద్యార్థులను శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని పోచంపల్లి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్ట నరసింహరావుతో కలిసి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్, ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు.

డోర్ నెంబర్ లేని ఓట్లను విచారించాలి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ టిడిపి ఆధ్వర్యంలో నందిగామ మండల తహశీల్దార్‌కి నందిగామ మండలంలోని కొన్ని గ్రామాల్లో జీరో డోర్ నెంబర్లులలో కొన్ని ఓట్లు ఉన్నాయని డిప్యూటీ తహశీల్దారు రిబ్కా రాణికి ఫిర్యాదు చేశారు. దీని విచారణచేసి, డోర్ నెంబర్లలో ఓట్లుండేలా చూడాలని కోరారు.

బాల్యవివాహాలతో సమాజానికి అనర్ధం

ప్రజాశక్తి - మైలవరం : బాల్య వివాహాలు సమాజానికి అనర్ధమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ సూపర్వైజర్లు, కార్యకర్తలు, మహిళా సంరక్షణా కార్యదర్శులకు జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైల్డ్ రైట్స్ అడ్వకేట్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా బాల్యవివాహాల నిరోధం, డ్రగ్స్ నివారణ, పిల్లల దత్తత నియమావళిపై అవగాహన జడ్పిటిసి తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించారు.

పోస్టర్లు అంటిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) ఎన్.టి.ఆర్.జిల్లా మహాసభలు జగ్గయ్యపేట పట్టణంలో ఈ నెల 25, 26 తేదీలలో జరగనున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలో గోడపతులతో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏం.సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి.గోపీనాయక్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రణయ్ తేజ, షేక్ రియాన్, షేక్ రెహ్మాత్ పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితిపై పలుచోట్ల టిడిపి, జనసేన నిరసన

ప్రజాశక్తి - మైలవరం : 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో టిడిపి జనసేన సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జి.కొండూరు మండలంలోని గడ్డమనుగులో నిరసన చేపట్టారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహన్‌రావు గోతుల్లో మట్టి పోసి పూడ్చారు. **ఎ.కొండూరు :** వైసిపి నాయకులు తమ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉందని అహంకార చర్యలకు పాల్పడుతున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులను బెదిరిస్తున్నారని వారి అహంకార చర్యలను మానుకోవాలని టిడిపి జనసేన నాయకులు హెచ్చరించారు. శనివారం మండలంలోని కంభంపాడు గ్రామంలో టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు శాంతి ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శావల దేవదత్ జనసేన జిల్లా కార్యదర్శి తిరువూరు నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కష్ణారెడ్డి, జనసేన కార్యకర్తలు కంభంపాడులో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం విస్సన్నపేట ఎ.కొండూరు రోడ్డుపై కుమ్మరి కుంట సమీపంలో కూలిన ఏడు కానాల వంతెనను పరిశీలించి అక్కడ వైసిపికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు బెజవాడ శంకర్ బాణావత్ బీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** రాష్ట్ర తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి కార్యాచరణ గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది కార్యక్రమంలో భాగంగా శనివారం గుంతలు పడి ధ్వంసమైన రోడ్లను పరిశీలించారు. మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి తంబళ్లపల్లె రమాదేవి, నాయకులు చెవిటికల్లు మున్నలూరు గ్రామం రహదారిలో గుంతలను పరిశీలించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు పాల్గొన్నారు. **భవానీపురం :** 43వ డివిజన్‌లో హారికా రెస్టారెంట్, ఊర్మిళానగర్ రోడ్డు, గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది... డిజిటల్ క్యాంపైన్ స్థానిక అధ్యక్షులు జెల్లీ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్, నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని రోడ్డు యొక్క దుస్థితిని పరిశీలించి అనంతరం స్థానిక ప్రజలను గత మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం వలన జరుగుతున్న ప్రమాదాలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు జెల్లీ. రమేష్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** తమ హయాంలో బిసిలకు తీరని అన్యాయం చేసిన

ఎ.కొండూరులో ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

నందిగామలో...

టిడిపి, జనసేన నాయకులకు బిసి సంక్షేమంపై మాట్లాడే అర్హతలేదని ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దిన్ మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు రోజులుగా టిడిపి, జనసేన నాయకులు బిసిల సంక్షేమంపై, కులగణన విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. టిడిపి, జనసేన నాయకులు అవాకులు చవాకులు మానాలని లేకుంటే బిసిలే వారికి తగిన బుద్ధి చెబుతారని గౌస్ మొహిద్దిన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి దండోరా రాష్ట్ర నాయకులు సి.రత్నం, తదితరులున్నారు.

ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కొత్తగా వచ్చిన ఓటర్ లిస్ట్‌లో ఫొటోస్, పేర్లు ఒకే రీతిలో ఉంటే వాటిని బిఎల్‌వోలు సరిచేయాలని తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా సూచించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ లిస్టులో ఏ విధమైన తప్పులు ఉన్న ఆయా బూత్ స్థాయి అధికారులు ఆ ఓటర్ కు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత గల వారికి ఫామ్స్6 ద్వారా నూతన ఓటుకు అప్లై చేయించాలని అలాగే ఊరు మార్పు, పేరు మార్పు లు కూడా సరి చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, వీఆర్వోలు, సచివాల సిబ్బంది, బిఎల్ఓ లు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలపై కళాజాత

ప్రజాశక్తి-పమిడిముక్కల : రైతులకు రుణాలు, నూతన సేవింగ్స్, ప్రధానమంత్రి జీవనజ్యోతి, ఏటీఎం కార్డులు కష్ణా కోపరేటివ్ బ్యాంకు నుండి అందిస్తున్నట్లు వీరంకి లాకు కష్ణా కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు బ్రాంచ్ మేనేజర్ ఉదయ్ కుమార్ అన్నారు.శనివారం మండలంలోని కష్ణ కోఆపరేటివ్ బ్యాంకు వద్ద బ్యాంకు పథకాలపై కళాజాత జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన సేవింగ్స్, రైతులకు రుణాలు విదేశీ విద్య రుణాలు బంగారం పై రుణాలను వివరిస్తూ కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు శనివారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. 20 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో ఐదుగురికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పెరుమాళ్ , కార్యదర్శి చలసాని శ్రీధర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు కొండాలమ్మ దేవస్థానం వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఈనెల 19వ తేదీన అమ్మవారి 15వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాతకాల సమయంలో అమ్మవారికి అభిషేకం, వివిధ రకముల పుష్పములతో పుష్పార్చన, సాయంకాలం పంచ హారతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరుగునని ధర్మకర్తల మండలిచైర్మన్ శేషం గోపి తెలిపారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఉంగుటూరు : పర్యావరణ పరిరక్షణ మనందరి సమష్టి బాధ్యత అని పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఆత్కూరు స్వర్ణ భారత్ ట్రస్టులో ముప్పవరపు వెంకయ్య నాయుడు వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారితో ముచ్చటించారు. అనంతరం కోర్సులు పూర్తి అయిన వారికి ధవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మానవ చర్యల కారణంగా పర్యావరణానికి ముప్పు ఏర్పడుతోందన్న ఆయన, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, తుఫానులు, తీవ్రమైన ఉరుములతో కూడిన తుఫానులు, కరువుల రూపంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామన్నారు. నీటికొరత, నదులు ఎండిపోవడం, కాలుష్యం పెరగడం లాంటి ప్రతికూల పరిస్థితులు మానవ జాతితో పాటు పలు జంతు, వక్ష జాతుల మీద సైతం తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితి మారాలంటే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ

మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

నడుం బిగిం చాలని సూచించారు. ప్రకతిని ప్రేమించటం ప్రకతితో కలిసి జీవించటం ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలన్న ఆయన, ప్రకతి పట్ల గౌరవ భావాన్ని కలిగి ఉండాలని, ప్రకతి పరిరక్షణ కోసం అన్ని విధాల ప్రయత్నం చేయాలని సూచించారు. మన పూర్వీకులుతో పాటు, భారతీయ ప్రాచీన పవిత్ర గ్రంథాలు కూడా ఇదే విషయాన్ని తెలియజేశాయని పేర్కొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : గిరిజనులకు హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు గిరిజన సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక చింతగుంటపాలెం గిరిజన కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయమూర్తి కె.వి రామకష్ణయ్య మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయాన్ని గిరిజనులంతా అందిపుచ్చుకోవాలన్నారు. గిరిజనులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా సామా జిక ఆర్థికపరమైన న్యాయాన్ని పొందగలుగుతారన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి ధూర్జటి మాట్లాడుతూ గిరిజనులంతా విద్యాపరంగా ఆర్థికపరంగా

మాట్లాడుతున్న కె.వి రామకష్ణయ్య

పురోగతి సాధించాలని, మధ్యలో చదువు మానేసిన గిరిజనులకు సంక్షేమ శాఖ విద్య కొనసాగింపు కు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అడ్వకేట్ సి హెచ్.ముసలయ్య ఉచిత న్యాయ సహాయాన్ని అందించే విధానాలను తెలియజేశారు. ఈ సమావేశంలో స్థానిక ఏఎస్ఐ కోటేశ్వరరావు, పి శివకుమార్, సచివాలయ సెక్రటరీలు న్యాయ సేవాధికార సంస్థ మరియు గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకింగ్ చరిత్రలో బందరుకు ప్రత్యేక స్థానం

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : వంద సంవత్సరాల క్రితం భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి మహనీయులు మచిలీపట్నంలో ప్రారంభించిన ఆంధ్ర బ్యాంక్ భారతదేశం అంతా విస్తరించి మచిలీపట్నం చరిత్రను సుస్థిరం చేసిందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ కే.వెంకట్రావు అన్నారు. ఆంధ్రా బ్యాంక్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నం 22వ డివిజన్ దేవుని తోట యానాదుల కాలనీలో వంద మందికి శీతాకాలం పరిష్కరించుకుని దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన కే. వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు నుండి పదవి విరమణ చేసిన, సంస్థ శత జయంతి ఉత్సవాలు చేస్తున్నందుకు రిటైర్ ఆంధ్ర బ్యాంకు ఉద్యోగులను అభినందించారు.రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కొల్లు సాయి మోహన్ రావు, మదర్ తెరిసా సేవా సమితి అధ్యక్షులు పైడిపాముల గురు ప్రసాద్ 22వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ ఆంధ్ర బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆర్. రాజారాం పాల్గొన్నారు.

వంట ఏజెన్సీ కార్మికులకు సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలంలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం కింద వంట చేయునిమిత్తం అవసరమైన వంట పాత్రల పంపిణీ కార్యక్రమం శనివారం గన్నవరం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో నిర్వహించారు. ఆయా పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రూ.7,000 నుండి రూ.16,000 విలువైన వంట పాత్రలను ప్రభుత్వం మంజూరు చేసింది. మండలంలో రూ.5,55,800 విలువైన వంట పాత్రలు పంపిణీ చేశారు. గన్నవరం ఎం.పీ.పీ అనగాని రవి, జెడ్.పి.టి.సి ఎలిజబెత్ రాణి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌసాని, ఎం.పీ.డీ.ఓ సత్యకుమార్, ఎం.ఈ.ఓ కె.రవికుమార్, ఎం.ఈ.ఓ-2 ఆర్.కమల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘంటసాల పిఎసిఎస్ మాజీ చైర్మన్ దోనేపూడి మృతి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల పీఏసీఎస్ మాజీ చైర్పర్సన్ దోనేపూడి వీర రాఘవేంద్రరావు (పీసుబాబు) (68) శనివారం సాయంత్రం మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కీ.శే.వేమూరి పట్టాభి మేనల్లుడు పీసుబాబు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పీసుబాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ప్రజల సందర్శనార్థం పీసుబాబు భౌతికకాయాన్ని ఆయన ఇంటి వద్ద ఉంచారు. పీసుబాబుకుభార్య, ఇరువురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పీసుబాబు అంత్యక్రియలు ఆదివారం ఉదయం 8గంటలకు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు :డిఐజి

పోలీసులతో మాట్లాడుతున్న డిఐజి

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలం మోటూరు లాంటి సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరుగ కుండా చర్యలు తీసుకోవాలని ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలు వార్షిక తనిఖీలలో భాగంగా గుడివాడ సబ్ డివిజన్లోని గుడ్లవల్లేరు, గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్లను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డి.ఐ.జి అశోక్ కుమార్ గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్ లో తనిఖీ నిర్వహించిన అనంతరం గుడివాడ లోని తాలూకా పోలీస్ స్టేషన్ లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుడివాడలో పెద్దగా నేర చరిత్ర కనిపించలేదన్నారు. గుడివాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన జగనన్న కాలనీలో ప్రజలు నివాసం ఉంటున్నారని, అక్కడ ఎటువంటి అసాంఘిక చర్యలు, గొడవలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గుడివాడతో పాటు పరిసర ప్రాంతాలలో గంజాయి, గుట్కా అమ్మకాలు పెద్దగా లేవని, ఈ ఏడాది రెండు కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా ఎస్పీ పి జాషువా, గుడివాడ ఇన్చార్జి డి.ఎస్.పి జయసూర్య , తాలూకా స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపికి చెన్నుబోయిన రాజీనామా

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :: టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా పనిచేస్తున్న కె.సీతారాంపురంకు చెందిన చెన్నుబోయిన శివయ్య టీడీపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2001లో వార్డు సభ్యునిగా, 2006లో ఎంపీటీసీగా ప్రజల మద్దతుతో టీడీపీ తరపున పోటీచేసి ఎన్నికయ్యానని, నిజాయితీగా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి నిబద్ధతతో పనిచేస్తున్న తనకు ప్రస్తుతం టీడీపీలో జరుగుతున్న పరిణామాలు జీర్ణించుకోలేక పార్టీ, పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

కోడూరులో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-కోడూరు : ఇటీవల పిల్లల ఫీజులు కట్టుకోలేక మతి చెందిన జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర అలియాస్ సిటీ కేబుల్ చంద్ర కుటుంబానికి కోడూరు మండలం వివిధ పార్టీల నాయకులు, అధికారులు స్పందించి ఆర్థిక సాయం అందజేశారు. కోడూరు గ్రామపంచాయతీ కార్య దర్శి యలవర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు 5000, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు 2000, బడే హేమ గంగాధర్, బత్తుల వెంకటేశ్వరరావు, కొండవీటి రామకష్ణ, బడే సాయి ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు చొప్పున కోడూరు మండల జర్నలిస్టులకు అందజేశారు. వీరితోపాటు పలువురు జర్నలిస్టులు కొంత నగదును అందించారు. ఈ మొత్తాన్ని దివి జర్నలిస్ట్ అసోసియేషన్ కు అందజేసి త్వరలో మొత్తాన్ని చంద్ర కుటుంబానికి అందజేస్తామని కోడూరు మండలం జర్నలిస్టులు తెలియజేశారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** ఇటీవల ఆర్థిక బాధల కారణంగా ఆత్మహత్య చేసుకున్న సిటీ కేబుల్ విలేకరి చంద్ర కుటుంబానికి గ్రామ ప్రముఖులు, టీడీపీ నాయకులు రావి చంద్రశేఖర్ (చిట్టి) రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని చల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పేరం మధుసూధనరెడ్డికి అందచేశారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంఎల్‌ఎ వెలంపల్లి, మేయర్

3 డివిజన్లలో ఆరోగ్య సురక్ష శిబిరాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 34, 49, 52 డివిజన్లలోని మూడు సచివాలయాల పరిదిలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్న ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు మూడు సచివాలయల పరిదిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించామన్నారు. ఈ క్యాంపులు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

స్థానిక విద్యాధర పురం 44వ డివిజన్‌లోని సుమారు రూ.45 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు రోడ్లకు శంకుస్థాపన చేసి అనంతరం నూతనంగా వేసిన భారత్ గ్యాస్ గోడౌన్ రోడ్డును పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి దుర్గారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగేశ్వరరెడ్డి

బ్రిడ్జికి నిధులు కేటాయింపుపై హర్షం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎంపి కేశినేని నాని నిధులతో రెడ్డిగూడెం కూనపరాజుపర్వ రహదారిలో బ్రిడ్జిల నిర్మాణం కోసం 3.14 కోట్లు మంజూరు చేసినందుకు టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గతంలోనే ఈ రహదారి కోసం పార్లమెంట్ సభ్యులు కేసినేని నాని 2.70 కోట్లు నిధుల మంజూరుతో రహదారి నిర్మాణం జరిగిందని, ఈ రహదారి నిర్మాణంతో 22 కిలోమీటర్ల ప్రయాణ భారం తగ్గి 5 కిలోమీటర్లకు కూనపు రాజు పర్వ వెళ్లొచ్చని అన్నారు. గ్రామస్తులు ఎంపికి ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

కావడి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట కొండపై గల శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 14 నుండి 22వ తేదీ వరకూ కార్తీక మాసం సందర్భంగా స్కంద షష్టి కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి స్కంద షష్టి సందర్భంగా శనివారం కృష్ణా నది నుంచి కొత్తపేటలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం వరక కావడి ఎత్తుకొని వచ్చిన స్వాములకు 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) స్వాగతం పలికారు. వారితో పాటుగా శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. వెంకటేశ్వరరావు, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ కార్యనిర్వహణాధికారి సలాది వెంకట సుబ్బారావు మాట్లాడారు.

ఇఎస్ఐలో ఉచిత వైద్య శిబిరం

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ఇఎస్ఐసి రీజనల్ కార్యాలయం ఆదేశాల మేరకు నగరంలోని ఇఎస్ఐ ఆసుపత్రిలో నగరపాలక సంస్థ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 200 మంది ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలను అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు ఇఎస్ఐ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి తెలిపారు. ఇఎస్ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతి నెలా ప్రివెంటివ్ హెల్త్ చెకప్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో గైనకాలజీ, షుగర్, బిపి, కార్డియాక్ చెకప్, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్‌తో పాటు అన్ని రకాలైన సమస్యలకు వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మునిసిపల్ వర్కర్లు సుమారు 4,500 మంది ఉన్నారని వారందరికీ వైద్య సేవలను అందించేలా ప్రతి వారం వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు.

అభివృద్ధి పథంలో పేట మున్సిపాలిటీ: మున్సిపల్ చైర్మన్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణ మున్సిపాలిటీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను, పట్టణ ప్రజల సహకారంతో అభివద్ధి పథంలో ప్రయాణిస్తుందని పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ పాలకవర్గం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 111 మున్సిపాలిటీలు ఉన్నాయని, ఈ మున్సిపాలిటీలలో కెల్లా జగ్గయ్యపేట మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రూ.27.27 కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.4.15 కోట్లతో 18. 20 కిలోమీటర్ల డ్రైనేజీ నిర్మాణం, రూ.6.62 కోట్లతో 10.52 కిలోమీటర్లు సీసీ రోడ్ల నిర్మాణం, పట్టణ ప్రజలకు రోజుకి 5 మిలియన్ లీటర్ల కష్ణ వాటర్‌ను అందజేయడం జరుగుతుందన్నారు. 96 లక్షల రూపాయలతో 14.22 కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిర్మాణం 16.6 లక్షల రూపాయలతో 22 చేతిపంపులు వేయడం జరిగిందన్నారు అంతే కాకుండా జగ్గయ్యపేట బస్టాండ్ సమీపంలోని పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణంలోని బంగారు పేటలో 53 లక్షల రూపాయలతో రెండు మేజర్ బ్రిడ్జిలను నిర్మించినట్లు తెలిపారు.రూ.1.90 కోట్లతో 2 వైయస్ఆర్ హెల్త్ అర్బన్ సెంటర్లను నిర్మించామన్నారు. రూ.60 లక్షలతో టౌన్‌హాల్ నిర్మాణం చేపట్టామన్నారు. పట్టణ పరిధిలో గల మున్సిపాలిటీ స్థలాలకు బోర్డ్ లను ఏర్పాటు చేశామన్నారు. రూ.3.5 కోట్లతో పట్టణంలోని ఊర చెరువును అభివద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కౌన్సిలర్ సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, డి ఈ శివ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెద్దలకూ వ్యాధి నిరోధక టీకాలు అవసరం

మాట్లాడుతున్న డాక్టర్.ఎంఎస్ గోపాలకృష్ణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకే కాదు పెద్దలకు కూడా అవసరమని, పెద్దలకు వేసే వ్యాధి నిరోధక టీకాల గురించి అవగాహన అవసరమని ప్రముఖ ఇంటర్‌వెన్షనల్ పల్మనాలజిస్టు డాక్టర్ ఎంఎస్ గోపాలకృష్ణ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం అధ్యక్షతన 'వయోజనులకు రోగనిరోధక టీకాలు' అనే అంశంపై శనివారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వయసు వచ్చాక కొందరికి కొన్ని వ్యాధులు అతి తేలికగా సంక్రమిస్తాయన్నారు. శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గడంతోనూ, చినకనతనంలో వేసిన కొన్ని వ్యాక్సిన్ల పవర్ తగ్గిపోవడంతోనూ తలెత్తే వ్యాధులు ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందన్నారు. అందుకని కొన్ని రకాల వ్యాక్సిన్లు పెద్దలకు వేయాల్సి వస్తుందన్నారు. పెద్ద వారిలో హైపటైటిస్ -బి, వేరిసెల్లా, మెనింగోకోకల్, యం.యం.ఆర్, న్యూమోకోకల్, హైపటైటిస్ -ఎ, హెచ్‌పివి, హెర్పిస్ జోస్టర్ వ్యాక్సిన్లు ముఖ్యమైనవని అన్నారు. పెద్దవాళ్లకి సంబంధించిన వ్యాక్సిన్లు వేయించుకోవడం వల్ల హాయిగా, ఆరోగ్యంగా, సురక్షితంగా జీవించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొని వందన సమర్పణ చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

స్క్రీన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న దృశ్యం

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో విజయవాడ మాచవరంలోని తిమిరి మల్లికికార్జునరావు చంద్రమతి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా శనివారం ఏర్పాటు చేశారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల జోలికి వెళ్ళద్దని, బతుకు దుర్భరం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థి దశలో విద్యార్థులు ఒక్కసారి ధూమపానం, మద్యం సేవించడం, గంజాయి, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఏకాగ్రతను కోల్పోయి మానసికంగా కంగిపోతారన్నారు. మత్తు పదార్థాల దుర్వినియోగంపై స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందన్నారు. పొలసనపల్లిలో ఏర్పాటు చేసిన 'బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో నవ జీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ ఎస్‌కె.నజ్మా, డి.విజయరాణి, మహిళా సంరక్షణ కార్యదర్శి బి.హెప్సిబా రాణి, ఉపాధ్యాయులు సిహెచ్.సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జడ్జి లక్ష్మీరాజ్యం

ప్రజాశక్తి - నందిగామ : విద్యార్థులకు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని నందిగామ సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. శనివారం నందిగామ ఎంజిహెచ్ స్కూల్‌లో నందిగామమండల న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా నందిగామ సీనియర్ సివిల్ జడ్జి వి.లక్ష్మి రాజ్యం పాల్గొని మాట్లాడారు. బాలల చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎజిపి మట్టా ప్రసాద్, బొబ్బిల్లపాటి భాస్కర్ రావు, కొమ్మినేని మౌలేశ్వర రావు, చిరుమామిళ్ల శ్రీనివాస్‌రావు, అజాద్, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం.మణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తోలేటి శ్రీకాంత్‌కు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న నిర్వాహకులు

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శాంతి కళ్యాణం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గన్నవరం మండలం ముస్తాబాదు గ్రామంలో కొండపై వేంచేసియున్న శివాలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారి అధ్వర్యంలో శ్రీ గోవింధమాంభ సమేత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొని పూజాధికాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేద పండితుల అధ్వర్యంలో కన్నుల పండువుగా కళ్యాణం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చైర్మన్‌కు స్వామి వారి చిత్ర పటంతో పాటు చిరు సత్కారం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున సంతర్పణలో ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సీతారామయ్య, నాయ కులు లోకేష్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు అనూహ్యస్పందన లభిస్తుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలో సామాజిక సాధికార యాత్ర సన్నాహక సమావేశంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని చిల్లకల్లు బీసీ కాలనీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుమారుడు, టిడిపి నాయకులు బత్తుల ఏడుకొండలు, పట్టణంలోని రంగు బజార్ ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ మూసా ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైసిపిలోకి చేరారు. ఉదయభాను మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పిస్తు సామాజిక న్యాయాన్ని పాటిస్తూన్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు చారుగుండ్ల కొండ రూ.17 వేల విలువైన మైక్‌సెట్‌ను నియోజకవర్గ కార్యాలయానికి అందజేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - భవానీపురం : గ్యార్మీ వేడుకల సందర్భంగా శనివారం రాత్రి భవానీపురంలోని మసీదు రజా వీధిలోని మసీదు వద్ద దాదాపు మూడు వేల మంది ముస్లిం సోదరులకు పసందైన విందు భోజనాలను ఐజా గ్రూప్ చైర్మన్, జనసేన నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐజా మాట్లాడుతూ ఏక్యా రజా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా క్రమం తప్పకుండా వేలాదిమంది ముస్లిం సోదరులకు భోజనాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, మసీద్ రజ ప్రెసిడెంట్ షేక్ కలీంపాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న గాయాజుద్దీన్

జాతీయ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దేశ పటిష్టతకు భవిష్యత్తుకు ఆలంబన క్రీడలేనని ఏలూరు రేంజ్ డి.ఐ.జి. అశోక్ కుమార్ అన్నారు. స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ రజతోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం జాతీయ స్థాయి క్రీడా పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏలూరు రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ జి.వి.జి. అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ నైనా జైస్వాల్ గౌరవ అతిథిగా విచ్చేశారు. ముఖ్య అతిథి జి.వి.జి. అశోక్ కుమార్ జాతీయ పతాకాన్ని, గౌరవ అతిథి నైనా జైస్వాల్ రజతోత్సవ పతాకాన్ని, కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వర రావు వల్లూరుపల్లి కళాశాల పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. డిఐజి. అశోక్ కుమార్ కు కళాశాల క్రీడాకారులు సుష్మా, సోమనాథ్ లు కాగడాను అందించగా క్రీడా జ్యోతి ని వెలిగించి రజతోత్సవ జెక్ ఫెస్ట్ 23 జాతీయ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమైనట్లు ప్రకటించారు. తదుపరి కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి ఎస్.ఆర్.జి.ఈ.సి. రజతోత్సవ వేడుకల ప్రాముఖ్యతను, జెక్ ఫెస్ట్ పేరిట నిర్వహించే కార్యక్రమాల విశిష్టతను సభకు పరిచయం చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల కో-ఆర్డినేటర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కోదండ రామారావు క్రీడా పోటీల నివేదికను, కన్వీనర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఆర్.వి. ప్రసాద్ రజతోత్సవ వేడుకల నివేదికను చది వారు. ఈ జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుండి 52 ఇంజనీరింగ్ కళాశాలల నుండి సుమారు 1150 మంది క్రీడాకారులు వివిధ క్రీడలైన వాలీబాల్, బాస్కెట్ బాల్, ఖో ఖో, కబడ్డీ, రూప్ స్కిప్పింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ లో పాల్గొన్నారని, ఈ పోటీల మహిళలకు, పురుషులకు వేరువేరుగా నిర్వహిస్తున్నామని 170 పురుషుల టీంలు, 110 మహిళల టీంలు వచ్చాయని క్రీడా పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం శివశంకర్ తెలిపారు. కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కో చైర్మన్ మునుసూరి శ్రీనివాసరావు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ పుల్లూరు పల్లి సత్యనా రాయణ, కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు పాల్గొన్నారు.

బెలూన్లు ఎగురవేస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న క్రీడాకారిణి నైనా జైస్వాల్

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

జెవిడి పథకాలకు జాయింట్ అకౌంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గన్నవరం : విద్యాదీవెన, వసతి దీవెన పథకాలకు తల్లి ఖాతాతో విద్యార్థికి కూడా ఉమ్మడిగా బ్యాంక్ అకౌంట్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఎస్ఎఫ్ఐ ఉత్తర్వులను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ గన్నవరం డివిజన్ కార్యదర్శి చిల్లర రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు ప్రారంభం నుండి తల్లి ఖాతాలో నిధులు జమ చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కొత్తగా... విద్యార్థిని కూడా చేర్చి జాయింట్ అకౌంట్ చేయడం వలన కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమటని ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వం విద్యాదీవెన పథకంలో నాలుగు దఫాలలో చివరి దఫా గత రెండు సంవత్సరాలు అమలు చేయలేదన్నారు. వసతి దీవెన 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి 10 వేలు మాత్రమే ఇస్తున్నారు. దీని వలన రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 1600 కోట్ల రూ. మిగల్చుకుందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే కొత్తగా పెట్టిన నిబంధన కూడా పథకాల్లో కోతలు విధించేందుకే అని స్పష్టంగా అర్థం అవుతుందని అన్నారు. పథకాలు అమలు చేయడంలో చిత్తశుద్ధి లేకుండా కోతలు విధించి నిధులు మిగిల్చుకునే కార్యక్రమం చేయడం సిగ్గుచేటన్నారు. కొత్తగా నిబంధన వలన ప్రయోజనం లేకపోగా అనేక నష్టం జరుగుతుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ అకౌంట్ నిబంధనను రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 1600 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

ఎస్ఎమ్ఎస్ కళాశాల బాలికల జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ఎల్ కె మోహనావు, లయన్స్ క్లబ్ సభ్యులు

అంతర్ కళాశాలల కబడ్డీ విజేత దుర్గామల్లీశ్వరి కళాశాల

ప్రజాశక్తి-ఉయ్యూరు : కృష్ణా విశ్వవిద్యాలయ మహిళా 12వ అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో విజయవాడ శ్రీదుర్గామల్లీశ్వరి మహిళా కళాశాల జట్టు ప్రథమస్థానం సాధించింది. అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల ఆవరణలో శు క్ర, శనివారం జరిగిన ఈపోటీల్లో వివిధ కళాశాలల నుండి 7 జట్లు పాల్గొన్నాయి. చివరి రోజు జరిగిన ఫైనల్ పోటీల్లో శ్రీ దుర్గా మల్లీశ్వరీ మహిళా కళాశాల జట్టు ప్రథమ, ఉయ్యూరు అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల జట్టు ద్వితీయ స్థానం సాధించగా విజయవాడ పీవీ సిద్ధార్థ కళాశాల జట్టు తతీయ స్థానంలో నిలిచింది. సిద్ధార్థ అకాడమి ప్రధాన సలహాదారు ఎల్ కె మోహనరావు ముఖ్య అతిథిగా, లయన్స్ క్లబ్ జిల్లా ట్రెజరర్ నూతక సాంబశివరావు, ఉయ్యూరు క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ అతిథులుగా హాజరై బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, వ్యాయామ అధ్యకుడు చంద్రబాబు తదితరులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు.

అంగన్వాడీ సౌదారాణి కుటుంబాన్ని ఆదుకోవాలి

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : అంగన్వాడి కార్యకర్త ముళ్ళపూడి సౌదా రాణి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి. రాజేష్ అన్నారు. సౌదారాణి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ శనివారం సిఐటియు నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు ఉయ్యూరు మండల తాహసిల్దార్ కే మస్తాన్ కు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు తమ ప్రాంతాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు చదువు చెప్పడం బాలబాలికలను క్రమశిక్షణతో తయారు చేయడంలో అంగన్వాడీ వర్కర్లు కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు.గర్భిణీ మహిళలకు పౌష్టికాహారం అందించడం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సర్వేలు పూర్తి చేయడంలో అంగన్వాడీ కార్యకర్తలు ముందు ఉంటున్నారని అన్నారు.ప్రభుత్వాలు అంగన్వాడీ కార్యకర్తలను చిన్నచూపు చూసి వీరికి కనీస వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఈఎస్ఐ వంటి సంక్షేమ ఫలాలు అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా చెందారని ఆరోపించారు. సౌదా రాణి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే సహాయం చేసి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ నాయకులు కనకరత్నం ఇందిరా, పద్మ సౌభాగ్యం భారతి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఉయ్యూరు రోటరీ క్లబ్ సేవా కార్యక్రమంలో ముందుంటుందని, రోటరీ పమిడిముక్కల, తోట్లవల్లూరు, ఉయ్యూరు మండలాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం మండలంలోని పత్తేలంకలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు ఉచితంగా సేవ చేయడం రోటరీ పరమావధని సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ వైద్య శిబిరానికి 115 మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. జాకీర్ షరీఫ్, సయ్యద్ మహమ్మద్, డాక్టర్ డి రవికుమార్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సుందరయ్య, అల్లూరి, గాంధీ విగ్రహాల ఏర్పాటుకు వినతి

పెనమలూరు : తాడిగడపసెంటర్లో ఇరిగేషన్ స్థలంలో ఏర్పాటు చేసిన ఆరు విగ్రహాలతో పాటు మహాత్మా గాంధీ, పుచ్చలపల్లి సుందరయ్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలను కూడా ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కమిషనర్ ప్రకాష్ రావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పర త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటీ సిపిఎం నాయకులు ఎస్కే కాసిం, పండమనేని శ్రీనివాసరావు, అన్నవరపు శ్రీనివాసరావు , పెనమలూరు మండల ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాత లక్ష్మీ, ఆర్టీసీ కృష్ణజిల్లా సిఐటియు నాయకులు పోతులూరి శ్రీనివాసరావు, పెనమలూరుమండల డివైఎఫ్ఐ యువజన సంఘం కార్యదర్శి పుసులూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-చల్లపల్లి : మొవ్వ మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం సాయంత్రం స్థానిక శ్రామిక గుంటూరు బాపనయ్య భవన్ లో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూరాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2018 డీఎస్సీ తరువాత నేటికీ ఒక డిఎస్సి కూడా వేయకపోవడంపై తప్పు పట్టారు. డీఎస్సీ నియామకాలు జరిపి సబ్జెక్ట్ ఉపాధ్యాయుల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సంబంధించి న అన్ని సబ్జెక్టుల్లో 20 24 లో రిటైర్డ్ అవుతున్న వారి రిటైర్మెంట్ నోటీసులు విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు కార్యక్రమానికి రాష్ట్ర ప్రచురణల కార్యదర్శి కె. ఏ.ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎల్ సుభాషిని, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి శివ కోటేశ్వరరావు ఎం రవీంద్ర బాబు హాజరయ్యారు. అనంతరం మొవ్వ మండలం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పి. రమేష్ బాబు అధ్యక్షులుగా ఎం. శివకుమార్, సహాధ్యక్షులుగా వై.వి. సతీష్ కే.నిర్మల, ప్రధాన కార్యదర్శిగా ఎం రత్నగిరి రావు, కోశాధికారిగా కే శివ నాగరాజు, కార్యదర్శులుగా ఏ ఎస్ ఎస్ వి కుమార్,పి రవిబాబు, ఎం.ఎల్. మంజుషా, బి బేబీ, పి.సురేష్ బాబు,కె.గోపాలకృష్ణ, కే.బ్రహ్మం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఎం రత్నగిరి రావు, ఎం. రవీంద్రబాబు, ఎం అనురాధ ఎన్నికలు నిర్వహించారు.

మొవ్వ మండల యుపిఎఫ్ నూతన కార్యవర్గం

మచిలీపట్నం రూరల్ మండల నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ మచిలీపట్నం యుటిఎఫ్ భవన్లో మండల కౌన్సిల్ ద్వారా నూతనంగా మచిలీపట్నం రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గా ఏ శ్రీనివాసరావు, ఆర్ వెంకటేశ్వరరావు తో పాటు నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎం బాలస్వామి, సహాధ్యక్షులు గా వై శివరామకృష్ణ, సహాధ్యక్షురాలుగా సిహెచ్ సునంద,కోశాధికారి గా.పి రామకృష్ణ,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎస్.శ్రీరాములు, మండల కార్యదర్శులు గా డి రజని, ఎం ఆదిశేషు, కె నాగరాజు,పి ధర్మేంద్ర, ఎం.నాగరాజు, ఎం.బాలకృష్ణ, వై సురేష్, ఏ ఎన్ శ్రీనివాసరావు,కె అర్జున్.జిల్లా కౌన్సిలర్స్ గా ఎస్ కృష్ణప్రసాద్,వి వి అర్ నాయుడు,టి మురళీకృష్ణ, కె రామలక్ష్మి,జె ప్రసాదరావు,కె ఎల్ వి ఎన్ వి ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికై సంఘం తరపున పని చేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ తెలిపారు. ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఎస్. వెంకటేశ్వరరావు, అబ్జర్వర్గా రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు హాజరయ్యారు.

కులగణన సర్వేపై సమీక్ష

ప్రజాశక్తి గూడూరు : గూడూరు మండలం గూడూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించబడిన కుల గణన సర్వే సమీక్ష కార్యక్రమంలో గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల గణన అనేది చాలా ప్రాముఖ్య అని, దీనిపై చాలా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగం. సులోచనరాణి విజయకుమార్, జడ్పీటీసీ వేముల సురేష్ రంగబాబు, గొరిపర్తి రవికుమార్, కో ఆప్షన్ మెంబెర్ కరీముల్లా, బత్తిన నాగ త్రినాధ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమంలో రంగారావు కృషి మరువలేనిది

పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉపాధ్యాయ ఉద్యమంలో పిన్నమనేని రంగారావు కృషి మరువలేనిదని కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పూర్వ శాసన మండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరావు కొనియాడారు. తన సర్వీస్ కాలం మొత్తం 40 ఏళ్లపాటు ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేశారని గుర్తుచేశారు. విజయవాడ మహానాడు రోడ్‌లోని గణేష్ నగర్‌లో శనివారం జరిగిన సంతాప సభలో పిడిఎఫ్ మాజీ ఎంఎల్‌సి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు పండిట్ అయిన రంగారావు 15 ఏళ్లపాటు అనుభవం ఉన్న టీచర్లకు, ప్రొఫెషనల్ అడ్వాన్స్డ్ టెస్ట్ ద్వారా వేలాదిమందికి శిక్షణ ఇచ్చి వారు బిఇడి ప్రమోషన్లు పొందేందుకు ఉచితంగా సేవలందించారని చెప్పారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎంత వత్తిడి వచ్చినా భయపడకుండా యుటిఎఫ్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నిలబడ్డారని అన్నారు. వామపక్ష భావజాలంతో జీవించిన ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు కృషి చేశారని అన్నారు. ఎంబి విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ తన భార్య చనిపోయినప్పుడు యుటిఎఫ్ పతాకం కప్పాలని రంగారావు కోరారని అన్నారు. మాతభాషను నిర్లక్ష్యం చేసి కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు ఇంగ్లీషు మీడియంపై వ్యామోహం పెంచుతున్నాయని విమర్శించారు. ఇటువంటి పరిస్థితిలో తెలుగు పండిట్ అయిన రంగారావు



సంతాప సభలో మాట్లాడుతున్న బొడ్డు నాగేశ్వరరావు

చనిపోవడం మాతభాష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఆయన భార్య పేరు మీద ఎంబి విజ్ఞాన కేంద్రానికి ఒక కంప్యూటర్ కూడా బహూకరించారని గుర్తుచేసుకున్నారు. ఉయ్యూరు హైస్కూల్‌లో గ్రేడ్-1 తెలుగు పండిట్‌గా రిటైరైన ఆయన గుడివాడ సమీపంలోని రుద్రపాకలో మొట్టమొదటగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారని, తన 18 ఏటనే ఉద్యోగంలో చేరి పూర్తికాలం సర్వీసులో ఉన్నారని తెలిపారు. తుదిశ్వాస వరకూ అభ్యుదయ భావాలతో జీవించి సమాజ అభ్యున్నతికి, ఉపాధ్యాయ ఉద్యమ వ్యాప్తికి శ్రమించారని కొనియాడారు. యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో యుటిఎఫ్ నాయకులు గోపాలకృష్ణ, రామకృష్ణ, ఉద్యమ అభిమాని పిన్నమనేని రాజారావు తదితరులు పాల్గొని రంగారావుకు నివాళు లర్పించారు.

'నాగలి కూడా ఆయుధమే' కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న విజయబాబు

గుండెను స్పృశించేదే అసలైన కవిత్వం

రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు

ప్రజాశక్తి - విజయవాడ : గుండెను స్పృశించే కవిత్వాన్ని నేటితరం కవుల నుండి సమాజం ఆశిస్తోందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు. అలాంటి కవిత్వమే సమాజంలో మార్పు తీసుకొస్తుందన్నారు. ఠాగూర్ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 'మల్లెతీగ' సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం కొమ్మవరపు విల్సన్‌రావు రచించిన 'నాగలి కూడా ఆయుధమే..' కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ అధ్యక్షోపన్యాసం చేస్తూ విల్సన్‌రావు కవిత్వంలో దళిత విప్లవ అస్థిత్వ వాదాల ఆనవాళ్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు సాగర్ శ్రీరామకవచం, బంగారురాజు కంఠ, సీనియర్ జర్నలిస్టు ఘంటా విజయ్ కుమార్ సభలో మాట్లాడారు. ఈ పుస్తకాన్ని అనిల్ డ్యాని సమీక్షించారు. కొమ్మవరపు విల్సన్ రావు తన స్పందనను వివరించారు. ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జమల పూర్ణమ్మ,, గ్రేడ్ వన్ గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్లెతీగ కలిమిశ్రీ తొలుత అతిథుల్ని వేదికపైకి ఆహ్వానించగా, కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ నిర్వహించారు.

సిఆర్‌డిఎ పరిధిలో అక్రమ లేఅవుట్ ధ్వంసం

ప్రజాశక్తి - విజయవాడ : సిఆర్‌డిఎ పరిధిలోని పెద్దపులిపాక గ్రామంలోని సర్వే నెంబర్ 192లో వేసిన అక్రమ లే అవుట్‌ను ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివద్ధి ప్రాధికార సంస్థ అధికారులు తొలగించారు. సిఆర్‌డిఎ కమిషనర్ వివేక్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఏమైన అనధికార లేఅవుట్లనుగానీ, కట్టడాలనుగానీ గుర్తిస్తే వాట్సప్ నెంబరు 7095599838కుగానీ, వెబ్ సైట్ నందు గాని సమాచారం ఇవ్వాలని సంబంధిత అధికారులు కోరారు.

షుగర్ వైద్యులు డాక్టర్ సరితకు అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : షుగరు వ్యాధిపై విస్తతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టినందుకు గాను విజయవాడకు చెందిన సీనియర్ డయాబెటీస్ కేర్ ఫిజీషియన్ డాక్టర్ సరిత కాకాని... 'ఆర్‌ఎస్‌ఎస్‌డిఐ వుమన్ డయాబెటాలజిస్ట్ అవార్డ్ 2023' అందుకున్నారు. ముంబయిలో జరుగుతున్న 51వ జాతీయ ఆర్‌ఎస్‌ఎస్‌డిఐ కాన్ఫరెన్స్‌లో బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న సదస్సులో అంతర్జాతీయ డయాబెటీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ అక్తర్ హుసేన్, ఆర్‌ఎస్‌ఎస్‌డిఐ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రిజ్ మక్కర్, పద్మశ్రీ డాక్టర్ శశాంక్ జోషి చేతుల మీదగా డాక్టర్ సరిత ఈ అవార్డును అందుకున్నారు. ఈ రంగంలో ఆమె చేసిన కషికి 2016లో 'డయాబెటీస్ అవేర్నెస్ ఇనీటియేటివ్ అవార్డు', 2022లో ఫాక్ట్స్ టాప్ 100 ఇండియన్ వుమన్ ఐకాన్ అవార్డును అందుకున్నారు. డాక్టర్ సరిత విజయవాడలో అపోలో షుగర్ క్లినిక్‌ను ఏర్పాటు చేసి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయవాడ ఐఎంఎ మహిళా విభాగం కార్యదర్శిగానూ ఉన్నారు. 2016-2019 సంవత్సరాలకు ఇండియన్ ఉమెన్ నెట్వర్క్ సిఐఐ హెల్త్ అండ్ వెల్ బీయింగ్ ఛాప్టర్‌కు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆమెకు అవార్డు రావటం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సరిత మాట్లాడుతూ ఈ అవార్డ్ తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

ముంబయిలో అవార్డు అందుకుంటున్న డాక్టర్ సరిత

కేంద్రానికి మరోసారి కరువు మండలాలపై ప్రతిపాదన

(మొదటి పేజీ తరువాయి)

శాఖ, వ్యవసాయ అధికారులు గణాంకాలను తీసుకొని.. రైతులకు పంట బీమాను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డిల్లీరావు వివరించారు. వర్షాభావ పరిస్థితుల దష్ట్యా కష్ణానదీ ఎగువ ఉన్న రిజర్వాయర్లలో నీటి నిల్వలు తగినంత లేవన్నారు. నాగార్జున సాగర్‌లో కేవలం 26 టిఎంసిల నీరు మాత్రమే నిల్వ ఉందని, ఇందులో 5 టిఎంసిలు కుడి, ఎడమ కాల్వల ద్వారా తాగునీటి అవసరాలకు ఉపయోగించాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు రబీ పంటల సాగు చేపట్టవద్దని సూచించారు. ఎక్కువగా నీరు అవసరమయ్యే వరి, చెరకు, అరటి తదితర పంటలు సాగుచేస్తే సకాలంలో నీరందక రైతులు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. ఈపంటలకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పెసర, మినుము, కంది, మిర్చి తదితర పంటలను సాగుచేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ తాగునీటి అవసరాలు మినహా ఇతర అవసరాలకు నీటిని మళ్లిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రకాశం బ్యారేజీ కింద కష్ణా డెల్టా పరిధిలో 13.8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందని, ఇందులో 6.79 లక్షల ఎకరాలు కష్ణాజిల్లా పరిధిలోకి వస్తుందని అన్నారు. కష్ణా తూర్పు డెల్టాలోని ప్రధాన కాల్వలైన బందరు కాల్వ, కెఇబి కెనాల్, ఏలూరు కాల్వ, రైవస్ కాల్వల ద్వారా సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పులిచింతల ప్రాజెక్టులో 44.50 టిఎంసిలు, పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి 36.09 టిఎంసిలు, పులిచింతల, ఉపనదుల ద్వారా 20.73 టిఎంసిలతో కలిపి మొత్తం 101.32 టిఎంసిలను ఇప్పటివరకు వినియోగించినట్లు చెప్పారు. ఈనెల 17 నాటికి పులిచింతల ప్రాజెక్టులో 13.66 టిఎంసిల నీరు మాత్రమే ఉండడంతో రబీకి నీటిని విడుదల చేయడం కష్టమన్నారు. కష్ణా జిల్లాలో ప్రధాన కాల్వల పూడికతీత పనులను సకాలంలో చేపడితే శివారు భూములకూ సాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

బుడమేరు పరిసర ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం

ఎంఎల్‌ఎ మల్లాది విష్ణువర్ధన్

విజయవాడ సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణువర్ధన్ మాట్లాడుతూ బుడమేరు పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిస్థితిని దష్టిలో ఉంచుకొని ఆహ్లాదకర వాతావరణాన్ని పెంపొందించేందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, దాని అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బుడమేరుపై ప్రతిపాదించిన వంతెనల పనులకు కొత్త అంచనాలు తయారుచేసి టెండర్లు పిలవాలని పేర్కొన్నారు. లిఫ్టులకు సంబంధించి కొత్త మోటార్ల ఏర్పాటుకు చర్యలు, ప్రస్తుతం ఉన్న పంటలకు చివరి వరకు నీరందించడం, కాల్వలకు నీరు రాకముందే చేపట్టాల్సిన పూడికతీత పనులు, పంట నష్టపరిహారం, చెరువుల్లో పూర్తిస్థాయిలో నీటి నిల్వలకు అవసరమైన పనులు చేపట్టడం తదితర అంశాలను నందిగామ, అవనిగడ్డ ఎంఎల్‌ఎలు మొండితోక జగన్మోహన్‌రావు, సింహాద్రి రమేష్ బాబు సమావేశం దష్టికి తీసుకొచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కొంత వరకు పంట నష్టం జరిగిందన్నారు. దీనిపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు బీమా మొత్తం అందేలా చూడాలన్నారు. వరి దిగుబడులు కూడా బాగా తగ్గే అవకాశం ఉందన్నారు. పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు, చెరువుల అభివద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నీటిపారుదల సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ టిజిహెచ్.ప్రసాద్‌బాబు, ఇఇ కష్ణారావు, ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యవసాయాధికారులు, ఎస్.నాగమణెమ్మ, పద్మావతి, మనిధర్, జ్యోతి రమణి, స్వర్ణలత, అనితా భాను, వెంకటేశ్వరరావు, కెనడీ, ఊర్మిళ, మార్క్ ఫెడ్ డీఎం నాగమల్లిక, ఉద్యాన అధికారులు బాలాజీ కుమార్, సుభానీ, ఏపీ సీడ్స్ అధికారి శ్రీనివాసరావు, మార్కెటింగ్ అధికారులు కిషోర్, మంగమ్మ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల లబ్ధికే కుల గణన : జెసి

(మొదటి పేజీ తరువాయి)

తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించేలా కషి చేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో గ్రామ, వార్డు సచివా లయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, డిస్టిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

IN THE COURT OF THE IInd Addl JUNIOR CIVIL JUDGE :: AT KHAMMAM.
0.S. No. 303 OF 2015.
BETWEEN:-
Union Bank Of India, madhira Branch,
Rep. by its Branch Manager .... Plaintiff
AND
Bodisha Nagachandra Rao and others
... Defendant
NOTICE
To
Bodisha Nagachandra Rao S/o. Appaiah Occ.: Agriculter R/o Kambhapadu Vill, Vasthvai Mandal, N.T.R. Dist,
The plaintiff herein had filed the above suit against youbefore this Hon'ble court for recovery of money along withsuit,and Interlocutory applications, the above case is posted to21-11-2023 for your appearance. That you are hereby requireto be attend either in person or through an advocate on 21-11-2023 at 10.30A.M before this Hon'ble court. Otherwise thematter will be heard and decided ex-parte.
(By order of the Hon'ble court)
K.PANDU RANGA RAO
Advocate, Khammam

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి గారి దివ్యసముఖమునకు
ఐ.ఎ.నెం.687/2023 ఇన్ ఓ.ఎస్.నెం.30/2021
బిట్వీన్:
రెండుచింతల సూర్యకిరణ్ .... పిటిషనర్
మరియు
కామినేని సాంబశివరావు మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్
17వ రెస్పాండెంట్: గూడూరు నాగ ప్రసాద్, తండ్రి. కనకదుర్గా ప్రసాద్, డోర్ నెం.52-1/9-4, ఎఫ్-2, 5వ ఫ్లోర్, సూర్యాటవర్స్, ఎన్.టి.ఆర్ కాలనీ, గుణదల, విజయవాడ-8.
18వ రెస్పాండెంట్: సుంకర పూజిత, భర్త. గూడూరు నాగ ప్రసాద్, డోర్ నెం.52-1/9-4, ఎఫ్-2, 5వ ఫ్లోర్, సూర్యాటవర్స్, ఎన్.టి.ఆర్ కాలనీ, గుణదల, విజయవాడ-8.
25వ రెస్పాండెంట్: కాటమనేని రామ్, తండ్రి. దుర్గాప్రసాదరావు, డోర్ నెం.28-16-5, చింతావారి వీధి, రామమందిరం దగ్గర, అరండల్‌పేట, విజయవాడ.
పై నెంబరు పిటిషన్ నందు పైన తెలిపిన 17,18 మరియు 25 రెస్పాండెంట్లు హాజరు నిమిత్తము ది.01-12-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన 17,18 మరియు 25 రెస్పాండెంట్లు వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల వారికి పరోక్షముగా పై పిటిషన్‌ను తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ///
వాయిదా తేది: 01-12-2023
ఎ.నిర్మల్‌బాబు, అడ్వకేట్
విజయవాడ. సెల్: 8099575045

ప్రకటన
నా క్లైంటు యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామం, గణేష్ వీధి, డోరు నెం.27-8 రు కాపురస్తులు కొండ రెడ్డియ్య గారి కుమారుడు కొండ వెంకన్న గారు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది, యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ ఆర్.యస్.నెం.157, 163 నుండి 170, 175 నుండి 181 మరియు 182(భాగం), 183(భాగం), 184 (భాగం) ర్లు నందు యల్.పి.నెం.2/2009 మరియు యల్.పి.నెం.39,40/2014 ర్లు దాఖలా ఎ-సెక్టారు 10వ బ్లాకులోని ప్లాటు నెం.10 రు దాఖలా చ.గ. 400.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును హైదరాబాద్ కాపురస్తులు బుర్రా అప్పలరాజ కుమార్ గారి కుమారుడు బుర్రా తలసిలోవా చక్రదర విశ్వకేశవ్ గారి వలన ది.03-01-2015వ తేదీన క్రయమును పొంది, శ్రీ విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.95/2015 రుగా విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించుకొని యున్నారు. అప్పటి లగాయతు సదరు ఆస్తిని వారు సర్వ హక్కులతో స్వాధీన పరచుకొని వారి స్వాధీన సర్వ సంపూర్ణ నిర్వివాద యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచూ యుండి యున్నంతలో సదరు పై తెలిపిన వారి తాలూకు స్థిరాస్తి యొక్క దస్తావేజులు మరియు సదరు దస్తావేజుల యొక్క యావత్తు లింకులను నా క్లైంటు నివసించు పై తెలిపిన అడ్రస్సు నుండి చిట్టినగర్ మీదుగా గాంధీనగర్ వెళ్ళు సమయములో వారి తాలూకు స్థిరాస్తి యొక్క దస్తావేజులలో ది.31-12-2016వ తేదీన శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం.529/2017 రుగా బుర్రా తులసిలోవా చక్రధర విశ్వకేశవ్ గారి పేరన రిజిష్టరు కాబడిన సవరణ దస్తావేజు యొక్క ఒరిజినల్ సవరణ దస్తావేజు పోయినట్లుగా గ్రహించి యున్నారు. కావున సదరు నెం.529/2017 రు ఒరిజినల్ సవరణ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ అప్పజెప్పగలరు. సదరు నెం.529/2017రు సవరణ దస్తావేజును ఉపయోగించి ఎవరైనా యెట్టి అన్యాక్రాంతములు జరిపిననూ నా క్లయింటు తీసుకొను యావత్తు సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి విషయమై ఎవరికైనా యెట్టి అభ్యంతరములు వున్న యెడల 10 రోజుల లోగా నాకు గాని, నా క్లయిటునకు గాని లిఖిత పూర్వకముగా తెలియజేయగల నిర్ణయము. తరువాత వచ్చు ఆక్షేపణలు స్వీకరించబడవు.
షెడ్యూలు
యన్.టి.ఆర్.జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన, జక్కంపూడి గ్రామ ఆర్.యస్.నెం.157, 163 నుండి 170, 175 నుండి 181 మరియు 182(భాగం), 183(భాగం), 184(భాగం) ర్లు నందు యల్.పి.నెం.2/2009 మరియు యల్.పి.నెం.39, 40/2014 ర్లు దాఖలా ఎ-సెక్టారు 10వ బ్లాకులోని ప్లాటు నెం.10 రు దాఖలా చ.గ.400.0లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు:
తూర్పు: ప్లాటు నెం.11 రు దాఖలా ఆస్తి అ.48.0లు
దక్షిణము: ప్లాటు నెం.9 రు దాఖలా ఆస్తి అ.75.0లు
పడమర: అ.40.0లు వెడల్పు గల రోడ్డు అ.48.0లు
ఉత్తరము: అ.40.0లు వెడల్పు గల రోడ్డు అ.75.0లు
యీ నాలుగు హద్దుల మధ్య చ.గ.400.0లు లేక చ.మీ.334.45ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును.
TORLIKONDA RAMAKRISHNA
M.A.,L.L.B Advocate,
D.No.7-135,
Venu Gopala Swamy Temple Street,
Nunna-521212,
Vijayawada Rural Mandal,
Krishna District, Cell:9849184404

ఆ కాళరాత్రికి 46 సంవత్సరాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ ప్రజలు ఏ పేరు చెబితే నిలువెల్లా వణికి పోతారు.. ఈ పేరు చెబితే ప్రజల వెన్నులో వణుకు పుడుతుందో ఆ చీకటి రాత్రి కి ఆదివారంతో 46 సంవత్సరాలు పూర్తవుతాయి. 1977 నవంబర్ 19వ తేదీన దివిసీమను కబళించిన పెను తుపాను ఉప్పెనగా కోడూరు-నాగాయలంక తీర గ్రామాలపై విరుచుకు పడగా ఆ ఘోర కలికి 11,000 మందికి పైగా ప్రజలు పశువులు బాయగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. వందల కోట్ల రూపాయల పంటలు నీటికి కొట్టుకుపోగా లక్షలాదిగా మూగజీవాలు మత్యువాత పడ్డాయి. ఈ సంఘటన ప్రపంచాన్ని కలిసివేయగా అనేక స్వచ్ఛంద సంస్థలు దివిసీమ వైపు పరుగులు పెట్టాయి అనేక రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు దివిసీమలోని ఘోర సంఘటనను చూసి చలించిపోయాయి. గ్రామాలలో పంట పొలాల్లో పంట కాలువల్లో గుట్టలుగా పడి ఉన్న శవాలను పశువులను దహనం చేసేందుకు నడుం బిగించిన మానవతావాదం దివిసీమను తిరిగి పునర్ నిర్మించేందుకు నడుం బిగించాయి. అప్పటి ప్రభుత్వంలో మంత్రిగా విధులు నిర్వహిస్తున్న మండలి వెంకటకష్ణారావు చెల్లించి తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధపడటంతో పాటు దివిసీమ ప్రజలకు సేవ చేసేందుకు స్వయంగా నడుం బిగించి ముందుకు సాగారు. ఆయనకు తోడు అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు రాగా వారితోపాటు అప్పటి సీపీఎం అగ్ర నేత పుచ్చలపల్లి సుందరయ్య తోపాటు విద్యార్థి యువజన సంఘాలు ముందుకొచ్చి సేవలు చేశారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో తుఫాన్ షెల్టర్ల నిర్మాణం చేపట్టాయి తిరిగి దివిసీమను నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టాయి సాధారణ పరిస్థితులు తిరిగి నెలకొనేందుకు సంవత్సరాల కాలం పట్టింది. అయినప్పటికీ ఆ సంఘటన జరిగి 46 సంవత్సరాలు అయినా ఇప్పటికీ దివిసీమ ప్రజల హదయాలలో విషాద సంఘటన కళ్ళల్లో కదలాడుతూనే ఉంటుంది. నిత్యం ప్రకతి వైపరీత్యాలకు గురయ్యే ఈ ప్రాంతం ఎప్పుడు ఏ ఉపద్రవానికి గురవుతుందో తెలియని పరిస్థితి అందువల్ల ప్రభుత్వాలు దివిసీమ ప్రజల శాశ్వత రక్షణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ముఖ్యంగా సముద్రపు ఉప్పు నీటి కట్టను పటిష్టం చేయాలని, అదేవిధంగా సముద్ర తీర ప్రాంతంలో మడ అడవులు పెంచడంతోపాటు వాటి అభివద్ధికి కషి చేయాలని, అదేవిధంగా గ్రామాలలో శాశ్వత రక్షణ కోసం కూలిపోయిన రక్షణ భవనాల స్థానంలో మల్టీపర్పస్ భవనాలను నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-కోడూరు : రైతుల వద్ద ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే విధానంలో పురోగతి అవసరమని కోడూరు మండల జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసేటప్పుడు రైతులకు ఇబ్బంది లేకుండా నగదు బదిలీ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోడూరు మండలం వ్యవసాయ అధికారి శ్రీధర్ ని కోరారు. కోడూరు అవనిగడ్డ రహదారి పరిస్థితిపై ప్రశ్నించగా ఆర్ అండ్ బి ఏ ఈ మాట్లాడుతూ కొత్తగా రోడ్డు నిర్మాణం కొరకు 16 కోట్ల 80 లక్షల రూపాయలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సాగునీటి విషయంలో కాలువ చివరి భూములకు కూడా నీరు అందించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ లతీఫ్ పాషా వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఉయ్యూరు విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి ఉయ్యూరు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14, అండర్ -17 విభాగాల బాలబాలికల రాష్ట్రస్థా యి క్రీడా పోటీలకు ఉయ్యూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠాల విద్యార్థులు ఎంపిక య్యారు. విజయవాడ, గుడివాడలలో ఇటీవల కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల సంయుక్త ఆ ధ్వర్యంలో జరిగిన పోటీల్లో ఉయ్యూరు పాఠశాల విద్యార్థులు అంత్యంత ప్రతిభ కనపర చి రాష్ట్రాయి పోటీలకు ఎంపిక య్యారు. అండర్ -14 బాలుర బాక్సింగ్లో వి. నందకిషోర్, వి.నాగచైతన్య, సాఫ్ట్బాల్లో వై.రాహుల్, బేస్బాల్లో జి.ఊహాశ్రీకర్ ఎంపికయ్యారు. బా లికల విభాగం త్రోబాల్లో ఎం. శ్రీప్రియధరణి, వి.జ్యోతిక, అండర్ -17 బాలుర టార్గెట్ బాల్లో వి.యువకిరణ్ ఎంపికయ్యారు. త్వరలో జరుగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్. రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా తరపున ఎంపికైన విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తారని ప్రధానోపాధ్యాయుడు శ్రీని వాస రావు తెలిపారు. ఈసందర్భంగా శనివారం ఏర్పటు చేసిన కార్యక్రమంలో పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వారికి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యా యులు జీవీ రమణ, జీ ఆర్ఎం లాల్, బాక్సింగ్ కోచ్ సూరిలను అభినందించారు.

పాండు రంగ స్వామి ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాండురంగ స్వామి ఉత్సవాలు నిమిత్తం ఏర్పాట్లును నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ వుత్సవాలకు వివిధ ప్రదేశాలు నుండి యాత్రికులు వస్తారు కావున మరుగుదొడ్లు మరియు మంచినీటి కొరత లేకుండా చూసుకోవాలని ఆలయ కమిటీకి సూచనలు చేసారు. ఏమైనా అవసరం ఉన్న యెడల ప్రతి సమస్యను తమ దష్టి కి తీసుకుని రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మేయర్ తో 5 వ డివిజన్ ఇంచార్జ్ వేముల వనబాబు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్ల దుస్థితిపై టిడిపి, జనసేన నిరసన

మోపిదేవిలో నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి-కోడూరు : రహదారుల సమస్యలపై తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామం వద్ద గంటల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అంటూ ప్రత్యేక నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, కష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు బండ్రెడ్డి రామకష్ణ, ఇరు పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** స్థానిక తెలుగుదేశం జనసేన నేతలు అధ్వాన రోడ్ల పరిస్థితిపై వినూత్న నిరసన చేపట్టారు. శనివారం మోపిదేవి మండలంలోని రావివారిపాలెం రోడ్ లో గోతుల ముందు నిలబడి ఎన్నాళ్ళీ బాధలు అంటూ నిరసన వ్యక్తం చేశారు. మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడుపు రత్న గోపాల్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ రావు, సి డి సి చైర్మన్ రావి నాగేశ్వరావు, రావి రత్నగిరి, చందన రంగారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** టీడీపీ, జనసేన పార్టీలు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" కార్యక్రమంలో భాగంగా శనివారం ఘంటసాల మండల పరిధిలోని యండకుదురు వద్ద గుంతలు పడిన రహదారిపై టీడీపీ, జనసేన నాయకులు నిరసన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, టీడీపీ నాయకులు బండి పరాత్పరరావు, అయినపూడి భాను ప్రకాష్, ఆవుల ధర్మవెంకట నరసయ్య, పరిశె చలపతి, తుమ్మల నందేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** గుడివాడ బైపాస్ రోడ్డులో టిడిపి - జనసేన ఉమ్మడి అధ్వర్యంలో గుంతల ఆంధ్ర ప్రదేశ్ కు దారేది నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ, రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు రాంబాబు, మురళి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ ::** రాష్ట్రంలో రహదారులపై ప్రయాణించాలంటే వాహన దారులతో పాటు ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఉందని టీడీపీ గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు, జనసేన సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు అగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నుండి బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి వెళ్లే రోడ్డుపై శనివారం టీడీపీ-జనసేన సంయుక్తంగా నిర్వహించిన గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో వారు పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నేతలు ఆళ్ల గోపాలకష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, చిరుమామిళ్ల సూర్యం, వేములపల్లి శ్రీనివాసరావు, యనమదల వెంకయ్యారావు, వేగిరెడ్డి పాపారావు, మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకి కనీసం డిపాజిట్లు కూడా రావని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు బండి రామకష్ణ అన్నారు. టిడిపి జనసేన పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేది కార్యక్రమాన్ని మండల పరిధిలోని దక్షిణచిరువోలు లంక గ్రామం రోడ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన రామకష్ణ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు.జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలోని 16 సచివాలయాల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 2023వ ఖరీఫ్ సీజన్లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని అధిగమించాలని ఉయ్యూరు ఆర్డిఓ.దాసిరాజు సూచించారు. మొవ్వ మండలంలో భట్ల పెనుమర్రు గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. దానిలోని డీఈవో, టి ఏ ల ద్వారా వివరాలు సేకరించి ధాన్యం కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై వారికి సూచనలు ఇచ్చారు.జిల్లాలోనే తొలిసారిగా 200 క్వింటాళ్ల ధాన్యాన్ని ఆన్లైన్ ద్వారా పామర్రు సరఫరా చేసిన గ్రామ ఉపసర్పంచ్ చలసాని వెంకటరత్నం ను పరోక్షంగా అభినందించారు. అనంతరం భట్ల పెనుమర్రు నుంచి కూచిపూడి వస్తున్న దారిలోని వరి పొలాలను పరిశీలించారు. అలాగే కూచిపూడి పిఎసిఎస్ లో గల ధాన్యం కొను గోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్‌తో చర్చించారు.

పోర్టు రోడ్డుకు భూమిచ్చిన వారికి నగదు అందజేత

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పోర్టుకు రహదారి నిర్మాణం ఎంతో కీలకమని పెద్ద మనసుతో భూమి ఇచ్చిన యజమానులకు యావత్ కష్ణాజిల్లా ప్రజానీకం రుణపడి ఉంటుందని మచిలీపట్నం శాసన సభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. శనివారం ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భూయజమానుల ఖాతాలకు ఆన్లైన్ చెల్లింపుల ద్వారా లబ్ధిదారులకు నగదు మొత్తాన్ని అందజేశారు. మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో "గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ అభివద్ధిలో భాగంగా రోడ్డు, రైలు కనెక్టివిటీ స్వచ్ఛంద భూసేకరణ 47 ఎకరాల 88 సెంట్ల విస్తీర్ణం కాగా, 20 మంది రైతులు శనివారం తమ 11 ఎకరాల 93 సెంట్లు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించారు. కాగా, వారందరికీ 6 కోట్ల 78 లక్షల 76 వేల 531 రూపాయల పరిహారాన్ని అందజేశారు. మచిలీపట్నం ఆర్డిఓ వాణి, తహసిల్దార్ శ్రీవిద్య, సర్వేయర్ గోవాడ రాజబాబు పాల్గొన్నారు.

మొవ్వ ఎలక్ట్రికల్ ఎఇగా రమేష్‌బాబు

ప్రజాశక్తి - మొవ్వ : మువ్వ మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరుగా ఏ. ఎన్.వి. వి. రమేష్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఏఈగా పనిచేసిన పీవీ శివ నారాయణ గుణ దల కార్యాలయానికిబదిలీ కావడంతో గత సంవత్సరన్నర కాలంగా ఖాళీగా ఉన్న ఆ పోస్టును ఎట్టకేలకు భర్తీ చేశారు. మచిలీపట్నం రూరల్ మండలం నుంచి రమేష్ బాబు బదిలీపై వచ్చారు.

విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - గుడివాడ : విద్యార్థుల ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ కృష్ణ జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి కోరారు. శనివారం గుడివాడ వెనిగండ్ల రాము తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థి, తల్లి జాయింట్ అక్కౌంటు మెలికతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యాసంవత్సరం మొదలై నెలలు గడుస్తున్నా విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు బకాయిలు రూ.1650 కోట్లు పెండింగ్‌లో ఉంచడంతో కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులని పరీక్షలు రాయనీయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఉపేంద్ర, సురేంద్ర, సూరిబాబు, అనంత్, పాపారావు, నారగాని వంశీ పాల్గొన్నారు.

సిపిఎం శ్రేణుల్లో ఉత్సాహం

ఈ నెల 15న విజయవాడలో ప్రజారక్షణ భేరి పేరుతో సిపిఎం నిర్వహించిన భారీ ప్రదర్శన, బహిరంగ సభ ద్వారా కేంద్రంలోని మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను, రాష్ట్రంలో అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీల అవకాశవాద రాజకీయాలను ప్రజలకు వివరించగలిగింది. సిపిఎం తన రాజకీయ ప్రత్యామ్నాయ విధానాల ద్వారా అసమానతలు లేని అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రాష్ట్ర ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసింది. ప్రదర్శన, బహిరంగ సభలకు అంచనాలను మించి జనం రావడం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రదర్శన, బహిరంగ సభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి, ముఖ్యంగా సుదూరంలో ఉన్న జిల్లాల నుండి సైతం సిపిఎం శ్రేణులు, అభిమానులు, సానుభూతి పరులతోపాటు పాలకుల విధానాలతో ప్రభావితమై ఇబ్బంది పడుతున్న అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేశారు. ఇందుకు సిపిఎం శ్రేణులు తీవ్రంగా శ్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి నిర్వహించిన ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలు, వీటికి అనుబంధంగా ఆయా జిల్లాలు, మండలాలు, గ్రామాల స్థాయిల్లో బహిరంగ సభ ప్రాధాన్యతపై విస్తృతమైన ప్రచారం నిర్వహించాయి. ఈ ప్రచారానికి ముందు వరకూ ప్రజాసమస్యలతో పాటు సామాజిక సమస్యలు, గిరిజన సమస్యలను తీసుకొని సిపిఎం ఉద్యమాలు నిర్వహించింది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యంగా లక్షలాది కుటుంబాల పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోలవరం ముంపు గ్రామాల నుంచి విజయవాడ వరకు వందల కిలోమీటర్ల సుదీర్ఘపాతయాత్ర నిర్వహించడం, ఇదే సమస్యపై కేంద్రంలోని బిజెపి-మోడీ వైఖరిని ఎండగట్టడం వంటివి నిర్వహించారు. మోడీ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంస్కరణలో భాగంగా చెత్త పన్ను దగ్గర నుంచి ఇతర పన్నుల భారాలు, ధరలు, కార్మిక సమస్యలు, రైతాంగ సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు సిపిఎం వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తోంది.

రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది

సభకు రాష్ట్రనలుమూలల నుంచి వేలాది మంది తరలి వచ్చారు. పార్టీ శ్రేణులతో పాటు విద్యార్థి, యువజన, కార్మిక, మహిళ, ఉద్యోగ, మధ్యతరగతి, అంగన్‌వాడీ, శ్రామిక మహిళ, గిరిజన, ముఠా, హమాలీ, షాపు ఎంప్లాయీస్, భవన నిర్మాణ కార్మికులు, ఆటో, వివిధ రకాల కళాకారులు తదితరులతోపాటు ఆయా తరగతుల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని రీతిలో రెండు వేల మందితో జరిగిన రెడ్ డ్రెస్ వాలంటీర్ల కవాతు ప్రదర్శనలో హైలెట్‌గా నిలిచింది. వెయ్యి మంది వివిధ రకాల కళాకారులు...ప్రత్యేకంగా 600 మంది వరకు డప్పు కళాకారుల ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కోయబూరలు, గిరిజన నృత్యాలు, కొమ్ము బూరలు, మహిళల కోలాలు, డప్పు దరువులు తదితర కళా రూపాల ప్రదర్శలు, నగర వాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రధానంగా రాష్ట్రంలోని ఆయా గిరిజన ప్రాంతాలయిన మన్యం జిల్లా రంప చోడవరం, పోలవరం, ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు హాజరయ్యారు. సభలో మాట్లాడిన పార్టీ అగ్రనేతలు సీతారామ్ ఏచూరి, బివి రాఘవులు, వి.శ్రీనివాసరావు, పుణ్యవతి, గఫూర్ తదితరులు....దేశాన్ని లూటీ చేస్తున్న బిజెపి కార్పొరేట్ విధానాలు, మతోన్మాద రాజకీయాలు, రాష్ట్రానికి అది ద్రోహం చేస్తున్న విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారపక్షమైన వైసిపి, ప్రధాన ప్రతిపక్షాలైన టిడిపి, జనసేన పార్టీలు...బిజెపి పట్ల, దాని అవకాశవాద రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిపిఎం నేతలు హెచ్చరించారు. అసమానతలు లేని అభివృద్ధికి నేతలు తమ ప్రత్యామ్నాయ విధాన ప్రణాళికను ప్రజల ముందు ఉంచారు. ప్రత్యామ్నాయ విధానాల అమలుకు ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

- రాజు

ఎంపికైన విద్యార్థులు

రాష్ట్ర క్రీడలకు విద్యార్థుల ఎంపిక

గంపలగూడెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర క్రీడలకు ఎంపికైనట్లు పిఇటి రాంబాబు తెలిపారు. ఈ నెల 17న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయిలో త్రో బాల్‌లో విజయం సాధించారు. 17 సంవత్సరాల లోపు పి.విక్రమ్, 14 లోపు వి.ప్రమీర్, పి.వెంకటేశ్వరరావు విజయం సాధించి రాష్ట్ర క్రీడలకు ఎంపికయ్యారు.**(ప్ర.వి)**

జాతీయ టిటి పోటీలకు హ్యాపీ వాలీ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు మధ్యప్రదేశ్‌లోని బోపాల్‌లో జరుగనున్న జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు నగరంలోని డాక్టర్ కె.కె.ఆర్. హ్యాపీ వాలీ స్కూల్ విద్యార్థులు అర్హత సాధించారని స్కూల్ చైర్మన్ కె.కోటేశ్వరరావు తెలిపారు. శనివారం నగరంలోని పాఠశాల ఆవరణలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.సుస్మిత, జి.హరిస్మిత, కె.నిఖిత, ఎం.సృజన కీర్తిలు తెలుగు రాష్ట్రాల్లోనే సిబిఎస్‌సి క్లస్టర్ పాఠశాలల నుండి తమ విద్యార్థులు ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.అవినాష్, కె.శ్రీ తేజ, డీన్ రఘురామ్, ప్రిన్సిపాల్ వై.రవికుమార్‌లను అభినందించారు. కోచ్ బి.శ్రీనివాస్, పిఇటి ఆర్.ఆదిలక్ష్మిని అభినందించారు.

అంకుర ఆస్పత్రిలో ప్రీ మెచ్యురిటీ డే వేడుకలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : ప్రపంచ ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా నగరంలోని అంకుర హాస్పటల్స్‌లో లైట్ ఆఫ్ లైఫ్ పేరుతో వేడుకలను శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ టర్మ్ శిశువుల ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకమైన వైద్యులు, నర్సులు, ఇతర సహాయ సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా అంకుర హాస్పటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం మాట్లాడుతూ ప్రెగ్నెన్సీ సమయంలో అతి సాధారణ సమస్యలలో ఒకటిగా ప్రీ టర్మ్ డెలివరీ కనిపిస్తుందన్నారు. అంకుర ఆస్పత్రిలో అత్యంత అనుభవజ్ఞులైన, నైపుణ్యం కలిగిన వైద్య బృందం వల్ల నెలలు నిండకుండానే పుట్టిన శిశువుల ప్రాణాలను కాపాడటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. హస్పటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి. విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ హాస్పటల్‌లో 250 కిపైగా నెలలు నిండకుండానే పుట్టిన శిశువుల ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. ప్రీ టర్మ్ డెలివరీలను నిర్వహించడంలో 98 శాతం సక్సెస్ రేటును కలిగిఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, వైద్య ప్రముఖులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న చిన్నారి

నగరంలో సినీనటి శ్రీ లీల సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మన విజయవాడలోని పవర్‌వన్ మాల్‌లో ఏర్పాటుచేసిన సౌల్ ఆఫ్ సౌత్ అనే రెస్టారెంట్‌ను సినీనటి శ్రీలీల, పవర్ మెక్ వ్యవస్థాపకుడు సజ్జా కిషోర్ బాబు, ఐరన్ హిల్ గ్రూప్ కో-ఫౌండర్ విధాతతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను పరిశీలించారు. రెస్టారెంట్‌లోని వంటకాలను రుచి చూశారు. అనంతరం శ్రీ లీల మీడియాతో మాట్లాడుతూ నగరంలో సౌత్ ఇండియా స్పెషల్స్‌తో ఆహార ప్రియులకు అనుగుణంగా రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తాను ఈ రెస్టారెంట్లో వంటకాలను రుచి చూశానని, ప్రతి స్పెషల్ ఐటమ్ నోరూరించేలా తయారు చేస్తున్నారని ప్రశంసించారు. సినిమా గురించి మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెగా హీరో వైష్ణవ తేజ్‌తో ఆదికేశవ చిత్రంలో నటించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. విధాత మాట్లాడుతూ ఈ రెస్టారెంట్ తమకు 17వ శాఖ అని ఆంధ్ర, కేరళ, తమిళనాడు, బెంగుళూరు, కర్ణాటకలో తమ శాఖలను విస్తరించి ఉన్నామని పేర్కొన్నారు. ఆహార ప్రియులను సంతప్తి పరిచేలా తమ సౌత్ ఇండియా వంటకాలు ఉంటాయని చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిశోర్ బాబు, నాగేశ్వరరావు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సదుపాయాలతో శ్రీనిధి లగ్జరీ పార్క్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న విజయవాడ- గుంటూరు జంట నగరాలకు అతి దగ్గరలో మంగళగిరి నవులూరు వద్ద శ్రీనిధి లగ్జరీ పార్క్ -1 ప్రాజెక్టును కార్తికేయ డెవలపర్స్, ప్రమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 22.72 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకమైన గెటెడ్ కమ్యూనిటీ నూతన ప్రాజెక్టును ప్రారంభించినట్లు సంస్థ చైర్మన్-మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ పారిశ్రామికవేత్త లావు సిద్దార్థ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తికేయ డెవలపర్స్ అండ్ ప్రమోటర్స్ రాచరిక, విలాసవంతమైన జీవన శైలిని అందించే సరికొత్త వెంచర్ మా శ్రీనిధి లగ్జరీ పార్ట్-1, మొత్తం 350 ప్లాట్లతో రూపొందుతున్న ఈ వెంచర్‌లో క్లబ్ హౌస్, చిల్డ్రన్ పార్క్ తదితర సౌకర్యాలు ఆకర్షణీయంగా నిలుస్తాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగంలో 1991 సం" నుండి 32 సంవత్సరాలు పైగా సుదీర్ఘ అనుభవం ఉన్న జంపాన వెంకటేశ్వరరావు కార్తికేయ డెవలపర్స్ అండ్ ప్రమోటర్స్ సంస్థ సిఇఒ ప్రజాశక్తితో ముచ్చటించారు. ప్రముఖ వ్యాపారవేత్త కే గ్రూప్స్ అధినేత లావు సిద్దార్థ్ ఆధ్వర్యంలో కార్తికేయ డెవలపర్స్ అండ్ ప్రమోటర్స్ అనే ఈ సంస్థ ఆఫీసును ప్రస్తుతం విజయవాడ నడిబొడ్డున ఫన్‌టైం క్లబ్ రోడ్డులో నూతనంగా ప్రారంభించామన్నారు.

వెంచర్ ప్రత్యేకతలు : శ్రీనిధి లగ్జరీ పార్క్ ప్రత్యేకతల గురించి మాట్లాడుతూ "విలాసవంతమైన ప్రవేశ ద్వారం చుట్టూ ఏడడుగుల ఎత్తులో ప్రహరీ గోడ, పక్క సిమెంట్ రోడ్లు, ప్రతి ప్లాట్ కి వాటర్ కనెక్షన్ సదుపాయం, సోలార్ పవర్, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ సదుపాయం,భూగర్భ డ్రైనేజీ, బటర్‌ఫ్లైమోడల్ విద్యుత్ వీధి దీపాలు, ప్రతి ఫ్లాట్‌కి యజమాని పేరుతో రాతి ఫలకం ఏర్పాటు, 24/7 సెక్యూరిటీ, రోడ్లకు ఇరువైపులా వాకింగ్ ట్రాక్స్, ప్రతి ఫ్లాట్ కి మొక్కలు ఏర్పాటు, స్విమ్మింగ్ పూల్, ఓపెన్ థియేటర్, పిల్లలు ఆడుకోవడానికి చక్కటి పార్క్, వర్షపు నీటి గుంటలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వెంచర్ విశిష్టతలు : మంగళగిరి రైల్వే స్టేషన్, ఏపీఐఐసీ హెడ్ ఆఫీస్, ఎయిమ్స్, ఎన్నారై, మణిపాల్ హాస్పిటల్స్ కు అతి చేరువలో పానకాల స్వామి దేవాలయానికి అత్యంత సమీపంలో మంగళగిరి బస్టాండ్ ఎస్.ఆర్.ఎం, విట్, ఎయన్ న్యు, అమ్రిత యూనివర్సిటీస్, థియేటర్స్, షాపింగ్ మాల్స్‌కు అత్యంత చేరువలో నివాస ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు అభివద్ధి చేస్తున్నామన్నారు. శ్రీనిధి లగ్జరీ పార్క్‌లో ఇన్వెస్ట్ చేసిన వారికి సైట్ తో పాటు బంపర్ ఆఫర్ కింద 250 చ"అ"ల సింగిల్ బెడ్ రూమ్ ఇంటిని ఆధునాతన హాల్, కిచెన్, బాత్రూమ్స్, గార్డెన్ వంటి సకల సౌకర్యాలతో ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇతర వివరాలకు ఫన్ టైమ్స్ రోడ్డు పటమటలో గల తమ ఆఫీసులో సంప్రదించవచ్చన్నారు.

డాక్టర్ ఇండ్లకు లోకనాయక్ జీవన సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, రచయిత డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డికి విశాఖ పట్నంకు చెందిన ప్రతిష్టాత్మక లోక నాయక్ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారం ప్రకటించారు. ఫౌం డేషన్ అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈసందర్భంగా మాట్లాడుతూ మానసిక వైద్య నిపుణుడిగా, ఎంతో సేవలందించడమే కాకుండా ఒక రచయితగా తన రచనల ద్వారా సమాజంలో మానసిక జబ్బుల గురించి ఎంతో అవగాహన కల్పించారన్నారు. అంతేకాకుండా నేడు మానసిక వైద్య శాస్త్రానికి ఒక గుర్తింపు, గౌరవం తీసుకువచ్చిన తొలి తెలుగు డాక్టరుగా డాక్టర్ ఇండ్లకు అవార్డును అందజేస్తున్నట్లు ప్రకటించారు. జనవరి 18న ఎన్‌టిఆర్, హరివంశరాయ్ బచ్చన్‌ల వర్ధంతి సందర్భంగా విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో అవార్డును డాక్టర్ రామసుబ్బారెడ్డికి అందచేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ ఇండ్లకు అవార్డు రావడం పట్ల పలువురు వైద్యులు, నగర ప్రముఖులు అభినందించారు.

క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌కు స్క్రీన్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆదివారం జరుగనున్న ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు నగరంలోని ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో అతిపెద్ద స్క్రీన్లను ఏర్పాటుచేశారు. భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి ఇప్పటికే నగర ప్రజలు ఎక్కడికక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహణలో ఐజిఎంసి స్టేడియంలో సెమి ఫైనల్ మ్యాచ్‌లో స్క్రీన్లను ఏర్పాటుచేశారు. మధ్యాహ్నం 1 గంట నుండి రాత్రి వరకు మ్యాచ్ జరుగనుంది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.